The First Telugu Bi weekly in Andhra Desa The only Telugu Newspaper
for H E H The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

హైదరాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౬-౦-౦
అర్థ ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD, (Dn.) WEDNESTDAY 5-7-33

ఒక వారము తరువాత ప్రాతపత్రిక కోరినచొ వెలకు పరిమితి లేదు.

సంపుటము ౮ } శా.శ.౧౮౫౫ శ్రీముఖనామసం॥ఆషాఢ శు॥౧౩ బుధవారము ౩౦-౯-౧౩౪౨ ఫ॥ { సంచిక ౧౮

సుల్తాను బజారులో పత్రికా నిర్బంధము

కొత్వాలి ప్రభుత్వ ప్రకటన

ప్రభుత్వ వార్తాలయపు డైరెక్టరుగారిటుల తెల్పుచున్నారు:—

౧౩౪౨ వ ఫసలీ తీర్ ౨౮వ తేదినాటి అసాధారణ జరీదాలో ప్రకటితమైన [illegible] ప్రకటనయొక్క రెండవ ప్యారాలో "[illegible] లోకుల [illegible]" ఉత్తమైన భాగము, ప్రభుత్వ కార్యాలయములలోనికిని, హైదరాబాదు నగర [illegible] చెందిన భాగముగా పరిగణింపబడగలదని (యిదివరకే యుండెను. అప్పటి [illegible] సుల్తాను బజారు [illegible] బజారులని [illegible] మ. ఘ. న. [illegible] సరిహద్దులలో [illegible] పత్రికలన్నియు [illegible] ములో నిషిద్ధము [illegible] ముతెలుపబడుచున్నది.

[illegible] గోల్కొండ పత్రికాధిపతి యొక్క [illegible]

శ్రీ మహా [illegible]

పండిత వి. ఆర్. [illegible] గారు

వీరు ప్రసిద్ధ [illegible] ౩౦ గారు [illegible] జ్యోతిష్య శాస్త్రము వీరు [illegible] ప్రసిద్ధిగాంచి ప్రత్యక్షానుభవము [illegible] రాజకీయ [illegible] శ్రీమహారాజావారి [illegible] జాతకశాస్త్ర ప్రవీణతను [illegible] నిష్పక్షపాత [illegible] పొందినవారు. జ్యోతిష జాతక [illegible] ప్రశ్న, చెప్పుటయందు ప్రసిద్ధిగాంచిన వారు వీరు [illegible] విషయములు ప్రత్యక్షానుభవములు. వీరిని దర్శించి మీయొక్క శుభాశుభములు తెలుసుకొనుడు.

ఆర్డరు:—
మదరాసు హోటలు
నాంపల్లి స్టేషను రోడ్డు,
హైదరాబాదు (దక్కను)

సంస్థాన ప్రజా మహాసభ

భారతదేశీయ సంస్థాన ప్రజా మహాసభయొక్క కార్యదర్శి క్రిందివిధి వ్రాయుచున్నారు:—

జూలై ౨౨, మరియు ౨౩ తేదీలలో యన్. సి. కెల్కారుగారి అధ్యక్షతలో బొంబాయిలో జరుపబడు దేశీయ సంస్థాన ప్రజా మహాసభయొక్క రాబోవు సమావేశము అనేక కారణములచే చాలా ముఖ్యమైనదని అందరకు ఒప్పుకోనగలదు. రాబోవు ఫెడరలు రాజ్యాంగములో భారత సంస్థాన ప్రజలగతి ఏమి అను ప్రశ్నకు సంబంధించిన అతిముఖ్య విషయములు అందు చర్చింపబడును. ఇప్పుడు సంస్థానాధిపతులును వారి ప్రతినిధులును వారు తెలియపరచు అభిప్రాయములే సంస్థాన ప్రజల అభిప్రాయములు అని మోసము చేయుచున్నారు. కాబట్టి దేశీయ సంస్థాన ప్రజలందరును ఈ విషయమున తమ అభిప్రాయమును స్పష్టముగాను గట్టిగాను తెలిపి, సంస్థానాధిపతుల వాదనను ఖండింపవలసి యున్నది.

వివిధ ప్రజలు తమతమ సంస్థానములలోని పరిస్థితులను గూర్చియు తమకు కలిగింపబడు కష్టములను గూర్చియు తెల్పిన అభిప్రాయములను మహాసభ యొక్క అధికారులు విచారించి ఆవిషయమున తగినచర్యను [illegible] లచియున్నారు.

కాబట్టి సంస్థానములలోనుండు ప్రజామహాసభా శాఖలు (రాష్ట్రీయములును, స్థానికములును కూడ) తమతమ అభిప్రాయములను, ముఖ్యముగా ఫెడరల్ రాజ్యాంగమును గూర్చినవాటిని మహాసభా సమావేశములకు తెలియజేయుటకుగాను ప్రతినిధులతో శీఘ్ర పంపవలసినదని ప్రార్థన.

ప్రతినిధులు తమతమ సంస్థానములలోని పరిపాలనమునకు సంబంధించిన యథార్థములను చక్కగా అవగాహన చేసికొని తగినంత సాక్ష్యమును సిద్ధముగా నుంచుకొని వచ్చుటకై ప్రార్థింపబడుచున్నారు. వారు మహాసభా వేదికనుండి తమతమ కష్టములను గూర్చి ఉపన్యసించుటకు వారికి అవకాశ మీయబడును. వారికష్టములను గూర్చి ఉపన్యసించుటకు వారికి అవకాశ మీయబడును, వారికష్టములను పోగొట్టుటకు తగిన చర్య గైకొనబడును.

మదరాసులో బస్సుల సమ్మె

మదరాసులో తిరుగు బస్సులలో చాలాబస్సులు జూలై ౧ వ తేది సమ్మెకట్టెను. పోలీసువారు రాకపోకలను కఠినముగా తనిఖీచేయుచుండుటచే ఈసమ్మె చేయబడెను. బస్సుల డ్రైవర్లును యజమానులును కలిసి పోలీసు కమీషనరుతో తమ కష్టములను చెప్పుకొన దలచియున్నారు.

బికనీరు మహారాజాగారి ఆరోగ్యము

బికనీరు మహారాజాగారికి శస్త్రచికిత్స జరిగిన తర్వాత ఆరోగ్యము కలుగుచున్నది. జూన్ ౩౦నాడు రాత్రి బొంబాయి నుండి బయలుదేరి అబూపర్వతమువీద రెండురోజులు నిలిచి బికనీరు వెళ్లిరి.

కాశ్మీరు ఆందోళన

అబ్దుల్లా విడుదలకు కాశ్మీర ప్రభుత్వమువారి షరతులు

శ్రీనగరు, జూన్ ౨౯:—

కాశ్మీరువిలేకరి యిట్లు ప్రకటించుచున్నారు: జూన్ ౨౭-వ తేదిని షేక్ అబ్దుల్ హమీదు గారును మరికొందరు అబ్దుల్ పార్టీ నాయకులును కలిసి కాశ్మీర ప్రధాని కొలువిన్నపము గావించుకొనిరి. ప్రస్తుతము రాజ్యములో శాంతి యేర్పడినది గాన వెంటనే అబ్దుల్లాగారిని విడుదల చేయవలసినదని వారి ప్రార్థన. కాని రాజ్యంలో అల్లరులు ప్రత్యక్షముగా లేకపోయినను చెదరింపులు తగ్గలేదనియు, అబ్దుల్లాగారిని కొలదిరోజులలో విడుదలచేయనిచో ప్రత్యక్షచర్యను గడంగెదమని ప్రభుత్వమునకు కొన్ని లేఖలు వచ్చుచుండెననియు అదినం ఉదయమే ఒకపాటి [illegible] జరిగెననియు ప్రధానామాత్యులు వీరికి చెప్పిరి.

ఒకనెలవున్నాళ్ళ, ఆగస్టులోపల నెట్టి అల్లరియు జరుగకుండినట్లయిన, అబ్దుల్లాగారిని విడుదలచేయవలసినదని హామీదారులు కోరిరి. దీనిని ప్రధానామాత్యులు పూర్తిగా ఆలోచించి [illegible] నుండి ౬ వారములలోగా ఎట్టిఅల్లరులును [illegible] సమాధానపెట్టుట కేర్పడిన [illegible] రెండుపక్షములకు శాశ్వత సమాధానము [illegible], యస్.యం. అబ్దుల్లాగారి [illegible] వారిని [illegible] పెట్టెదమని మాటనిచ్చిరి.

వింతలు: విశేషములు.

వాయువునుండి విద్యుచ్ఛక్తి

అలెగ్జాండరు జామేక్ గారు బెల్ గ్రేడుయింజనీరు. వీరు ౧౫ సంవత్సరములు పరిశోధనచేసి వాయువునుండి విద్యుచ్ఛక్తిని సముకూర్చు నూతన యంత్రమొకటి కనిపెట్టిరి. ఈపరిశోధన ఫలించినచో మానవప్రకృతి వరప్రసాదమ్ము భవిష్యత్తునంతను మార్చివేయును.

జామేక్ గారి దీపములు రాత్రింబవళ్లు వాయువునుండి సమకూర్పబడిన విద్యుచ్ఛక్తి మూలమునసే వెలుగుచున్నవి. విశ్వమంతయు యీ భూగోళమే విద్యుచ్ఛక్తి యంత్రములోని పెద్ద మోటారువలె నిరంతరము తిరుగుచుండుట వలన విస్తారముగా విద్యుచ్ఛక్తి తయారగుచున్నదనియు దీనిని ఎవరును వినియోగించుటలేదనియు జామేక్ గారు అభిప్రాయపడుచున్నారు. వీరి పరిశోధన ఆచరణయోగ్యమైన పక్షమున మానవ ప్రకృతికి విద్యుచ్ఛక్తి చౌకగాను, సులభముగాను లభింపగలదు. ఈ పరిశోధన శాస్త్రజ్ఞుల ఆమోదము బడయవలెను.

రెండుతలల శిశువు

వింత జననము

తే 28-6-33 ది గురువారమున విజయనగరకంటన్మెంటులోనున్న యొకహరిజనస్త్రీకి ఒక వింతశిశువు జన్మించెను. ఆశిశువునకు రెండుతలలు, మూడుకాళ్లు, మూడుచేతులు- మూడు చెవులు గలవు. ఇది చూచువారలకు కడు ఆశ్చర్యము కలిగించినది. శిశువుమాత్రము జననమొందిన కొలదికాలములోనే మరణించెను. నాటిపగలంతయు శిశువును పట్టుకొని పట్టణమంతయు త్రిప్పిరి. ఆశ్చర్యకరమగు ఈజననము చూచిన వారలు అసంఖ్యాకులు.

దొంగ టెలిగ్రాము

నెల్లూరు గ్రామ మునసబులగు పేర్నూరు పెంచలరెడ్డిగారికి జూన్ ౧౯ వ తేదిని ఒక టెలిగ్రాము నంద్యాలనుండి వచ్చెను. టెలిగ్రాఫు మనియార్డరుగా రు 20/-లు పంపవలసినదని అందులో నుండెను. ఆప్రకారం రు 20 లు పంపబడెను. పైకం అందినటుగా రశీదుకూడ చేరెను. కాని పంచెలరెడ్డిగారికి అనుమానం కలిగి నంద్యాలకు ఉత్తరము వ్రాసిరి. చిరునామాదారు పైకం తనకు అంపలేదని జవాబువ్రాసెను. ఇదంతయును మోసమని ఎంచి తపాల అధికారులకు రిపోర్టు చేసెను

నీటిలో బాంబు ప్రేలుడు

జూలై ౧ ఉదయము మదరాసు, హారిసు బ్రిడ్జివద్ద కూవమునదియందు పెద్ద ప్రేలుడుధ్వని వినబడినందున చాలమంది వంతెనవద్దచేరిరి. ఒక సీసా కూవమునదిలో తేలుచు వంతెన వైపునకు వచ్చుచు ఒక్కమారుగ ప్రేలెను. అచట పొగ అమితముగా వచ్చుచుండెను. గుంపులో నొకరు టెలిఫోను చేసినందున క్షిమాపణలావ్రువారు వచ్చిరి. ప్రేలుడునకు కారణము తెలియదు. పోలీసువారు విచారించుచున్నారు. అచట నీటిఅడుగునుండి బుడగలు వచ్చుచున్నవి.

డాక్టరు బిసెంటుగారి యోగదృష్టి

డాక్టరు బిసెంటు, బిషప్ లెడ్ బీటర్ గార్లు 1895 సం॥ నుండి సాగించుచుండిన యోగదృష్టి ఫలితములను ప్రచురించిరి. వీరి సాధన ఫలితముగా 99 ఎలిమెంట్సు, (విభజించుటకు సాధ్యముకాని సూక్ష్మపదార్థములు)గలవని, తెలిపిరి. పేటితూనికలను గూడ వీరు తెలిపిరి.

నూతిలో చిరుతపులి

ఖూకల్లియను గ్రామంలో నొకనూతి లో నొక చిరుతపులి పడియుండెను. దానిప్రక్కనొక చచ్చినకుక్క నీళ్లలో తేలుచుండెను.

ఉదయమొక స్త్రీ నీళ్లు చేదుకొనుటకై చేద నూతిలో వేసెను. ఆబకెట్టుమీదికి చిరుతపులి దుమికెను.

నూతిలోనుండి పైకెక్కి వచ్చుటకై యత్నించెను. ఆమె ఊరిలోనివానికి చెప్పెను. వారువచ్చి ఆచిరుతపులిని చంపివేసిరి.

గ్రా మ జ ను ల ను ద్ధ రిం పు డు

స్త్రీలకొక హితబోధ

శ్రీమతి సుబ్బారాయనుసతిగారి ప్రసంగము

పూనానగరమునందలి నారీవిశ్వవిద్యాలయపు పట్టప్రదానసభ జూలై ౨౮ తేది జరిగెను. శ్రీమతి రాధాబాయిసుబ్బారాయనుసతి అధ్యక్షతలో అగ్రాసనమలంకరించెను. శ్రీమ. డాక్టరు సుబ్బారాయనుగారి సతీయగు యీమె గొప్ప విదుషీమణి. భారతి నారీమణులపక్షమున మొదటి రౌండుటేబిలు సభకు ప్రతినిధిగ పోయియుండెను. ఆ ముఖ్య ప్రసంగమును ఇడి క్రిందియుంచో ముఖ్యాంశములను ముద్రించుచున్నాము.—

ఆధునిక కాలమునందు భారతవర్షమునందు స్త్రీలయు మల పురుషులు పౌరాత్యపంతులై వారి వికాసమున కెంతయు కృషి చేయుచున్నారు. దేశాభివృద్ధికి అవసరమైన సకల కార్యములందును స్త్రీలు అత్యుత్సాహము పొందుటను తోడ్పడుచున్నారు. మన విశ్వవిద్యాలయములందు చదువుకొనుటకు స్త్రీలకు పురుషులకు నెట్టి భేదములేదు. వానియందు యెట్టిభేదము పాటింపుటలేదు. వారి చదువు సంధ్యలయందు భేదములేదు. ఆ యిరువురును అన్ని పరీక్షలకు చదువుకొని జ్ఞానము నార్జింపవచ్చును. ఉద్యోగములలోకూడ నిరసమాన ముగ ప్రవేశింపవచ్చును. నేను ప్రతి విశ్వవిద్యాలయము వింది కేటు వర్గమునందుకూడ స్త్రీలు సభ్యురాండ్రుగ కావచ్చును. ఉదితరవర్గములందును వారు సభ్యురాండ్రుగ నుండవచ్చును. యెట్టి యాటంకములు లేవు. ఐరోపా దేశములలోని చాల విశ్వవిద్యాలయములందట్టి యభివృద్ధి గోచరింపదు.

చెన్న రాజధానియందలి యనుభవమును మాది చేతు మాటలాడుచుంటిని. రాజకీయసంఘములందుగాని, పరిపాలక సంఘములందుగాని స్త్రీలకట్టి యడ్డములేదు. మునిసిపాలిటీలయందును, తాలూకా జిల్లాబోర్డులందును, స్త్రీలకు ప్రాతినిధ్యము కలదు. పురుషులవలెనె స్త్రీలు ఇందుకార్యములం నిర్వహించుచున్నారు. వివిధరాష్ట్రీయ శాసనసభలందును భారత శాసనసభయందును స్త్రీలకు ప్రాతినిధ్యమున్నది. స్టేటు కౌన్సిలుకు మాత్ర మిట్టిది లేకున్నది. త్వరలో అయ్యంతరము పోవునని తలచుచున్నాను.

నారీజనోద్యమ మింకను శైశవదశయందేకలదు. కాని ఆల్పమైన స్వల్పకాలమున చాల అభివృద్ధి వికాసములను పొందినదను టకు సందియములేదు. దాని కెన్నియో విఘ్నములున్నవి. వీని నన్నిటిని నాకిందుచెప్పుటకు నవకాశము చాలకున్నది. ముందుముందిది చాల వికసించునను నమ్మకము కలుగుచున్నది. దేశజీవనమునందు స్త్రీలు తమ సముచితస్థానమును పొందవలయును. కేవలము వారు గృహకృత్య నిర్వహణములో నిరతులైయుండుట చాలదు. స్త్రీలు సాంఘిక కార్యములను నిర్వహింపవలయును. స్త్రీలు విద్యావంతురాండ్రగుచున్నారు. ప్రజాకార్యములను వారు నైపుణ్యముతోను వివేకముతోను నిర్వహించుచున్నారు. సేవాశక్తియు నేడు జనాదరణను లభించుచున్నది. స్త్రీల విద్యాభివృద్ధికి ప్రోత్సాహము లెక్కువ యగుచున్నది. ఇంకను అభివృద్ధి యగుట కవకాశమున్నది. నాటికి ముప్పది యేండ్లకిందట స్త్రీలు చాలకొంది విశ్వవిద్యాలయములందు చదువుకొనుచుండిరి.

ఇప్పుడు చాల మారినది. ఇప్పటివలె అప్పుడు స్త్రీలకు ప్రత్యేక కళాశాలలు లేవు. స్త్రీలప్పుడు పురుషులతో కలిసి విద్య నభ్యసింపవలసి యుండెను. వారప్పుడు ప్రైవేటుగా లేదయెను చదువుకోవలసి యుండెను. అప్పుడు నేను ముగ్గురు స్త్రీలము బి. ఏ. క్లాసు చదువుకొనుచుంటిమి. నేడు చెన్నపట్టణము నందున్నన్ని స్త్రీవిద్యాలయములు ఉన్నవి. వివిధ ప్రాంతములలో కూడకొన్ని గలవికలవు. ఇతర రాజధానులలోకూడ స్త్రీలయందేనా విద్య యభివృద్ధిగాంచెను. బొంబాయి రాజధానియందు చాలమంది స్త్రీలు ఉన్నత విద్యనభ్యసించుచున్నారు. ఆవిశ్వవిద్యాలయము వారిక్రింద స్త్రీలకు ప్రత్యేక కళాశాలలేదు. కాని స్త్రీల విశ్వవిద్యాలయము బొంబాయి రాజధానియందే విలసిల్లుచున్నది. భారతవర్షము నకు నిదియొక జాతీయ విశ్వవిద్యాలయము.

స్త్రీలకు ప్రత్యేక విద్యాలయముల విషయమై కొంత నటి చెప్పియుంటిని. స్త్రీలు పురుషులు కలసి ఒకే విద్యాలయములో చదువుకొనరాదని నేను చెప్పుటలేదు. స్త్రీవిద్యాభివృద్ధికి ప్రత్యేక కళాశాలలు ముఖ్యమని తప్పక యొంచితీర వలయునని నేను యెంచును. దీని విషయమై కొంతయు భిప్రాయ భేదము కలిగించు చున్నది. అవంగ నేనేయగుదును. మనదేశమునందలి సాంఘికాచారములవలన స్త్రీలకు ప్రత్యేక విద్యాలయము లుండవలయునని చెప్పవలయును. కాని మన దేశము చిన్నదిగాక చాలవిశాలమై యుండుటయేగాక చాల బీదదేశమై యున్నది. ఇంతటి దేశమునందెల్ల ప్రత్యేక విద్యాలయములు పెట్టుటకు చాల కష్టమైయుండును. అందు చే స్త్రీ విద్యావికాసము త్వరగ సాధ్యమగుటకు స్త్రీపురుషులిద్దరును కలిసి చదువుకొనుట యవసరమై యుండును. సాధ్యమైనప్పుడు ప్రత్యేక విద్యాలయముల నెలకొల్పుచుండవలయును.

స్త్రీ పురుషులకు విద్యావిధాన మొకటిగ నుండరాదను భావముకూడ కలదు. బాలుర విద్యావిధానమునకంటె బాలికావిద్యావిధానము భిన్నముగ నుండవలయునని వాదింతురు. స్త్రీలు గృహకృత్యములు నిర్వహింపవలయును గనుక వారి విద్యావిధానము భిన్నముగ నుండవలెనని చెప్పుటకు అవు విద్యారంభ దశయందట్టి భేదము పాటించుటకు వీలగును గాని ఉన్నత విద్యయందు పాటించుటకు వీలుకాదు. భారతవర్షమునందలి విశ్వవిద్యాలయములు స్త్రీవిద్య పురుషవిద్యయను భేదమును పాటించుటలేదు. వానియందు స్త్రీలు పురుషులు సరిసమముగ చదువుకొని పరీక్షలం దుత్తీర్ణులగుచుందురు. అట్టి స్థితిలో వీనియందు భిన్న విద్యావిధానమును కల్పించుట సులభసాధ్యముకాదు. కాని గృహకృత్య నిర్వహణమునకు సంబంధించిన విషయములను వీరుకూడ సమముగ నేర్పరుచుచున్నారు. నారీ విశ్వవిద్యాలయమందులో చాల సహాయభూతము గ నుండును. నారీ విశ్వవిద్యాలయము స్త్రీలకు సంబంధించి నయంశములలో చాల శ్రద్ధవహించి వారి నింటి శిక్షితురాండ్రుగ నొనర్చవచ్చును. పురుషులతో బాటు కలసి చదువుకొనుట కిష్టపడని స్త్రీలకు నారీ విశ్వవిద్యాలయము వారియుక్త విద్యాభ్యాసమునకు తోడ్పడవచ్చును. స్త్రీలకు మీ విశ్వవిద్యాలయము చాల యుపయోగకారియై యున్నది. స్త్రీలు మీకు కృతజ్ఞురాండ్రై దానికి ప్రోత్సాహము కలిగింపవలయును.

పరీక్షలం దుత్తీర్ణురాండ్రైన మీకు కొన్ని సంగతులు చెప్పదలచితిని. మీకు జీవితములందు ముఖ్యదశ సంప్రాప్తమయ్యెను. భావిదశయందు మీ భావములు పరుగులిడు చుండును. భావితను స్పష్టముగ నిర్ణయించుకొనవలయును. జీవితమునందలి కష్టనష్టముల స్త్రీలు కెన్నియో యవకాశములు మనదేశమునందు నిప్పుడేర్పడినవి. స్త్రీవిద్య పెరిగినకొలదిని అవకాశములు నిన్నిందును విద్యావంతురాండ్రైన స్త్రీలు ప్రజాసేవయందు నర్పన కార్యకలాపములుకూడ మీ సముఖమునందున్నవి.

రాజకీయ రంగమునందు చాలమంది స్త్రీలు కృషిచేయుచున్నారు. వివిధ కృత్యములందును వారు పనిచేయుచున్నారు. పత్రికలయందును, వైద్యమునందును చాల స్త్రీలు ప్రవేశించి పని చేయుచున్నారు. వారి కార్యములందు వ్యాప్తిని గాంచుచున్నవి. న్యాయవాదవృత్తిని కూడ స్త్రీలభ్యసించుచున్నారు. కొందరు పత్రికా నిర్వాహకులుగను చేసి. నాశ్చాత్య దేశములందు స్త్రీలే కార్యదర్శిత్వము చేసి నిర్వహించుచున్నారు. నేను ౧౯౩౦ లో రౌండుటేబిలుసభకు పోయినప్పుడు చెప్పియుంటిని. అప్పుడొక స్త్రీపతిచయము లభించె నేను కార్యదర్శిని వగనుపయోగించినాయమె ఆమె నన్నుపచరించుచుండెను. కార్యదర్శి కృత్యములను మన స్త్రీలుకూడ నిర్వహించవచ్చును. ప్రజాసేవయందు చాలమంది స్త్రీలు నిమగ్నలైయున్నారు. కొందరు శాసనసభ్యురాండ్రై సామర్థ్యముతో కార్యములను నిర్వహించుచున్నారు. లోకలుబోర్డులు, మునిసిపాలిటీలందు స్త్రీలు సభ్యురాండ్రై యుండి గ్రామాభివృద్ధికి కృషిచేయుచున్నారు. స్త్రీలు గౌరవన్యాయాధిపత్యమును నిర్వహించుచున్నారు. ప్రజాభివృద్ధి కార్యములందు స్త్రీలు చాల శ్రద్ధతో పనిచేయుచున్నారు. సంఘసంస్కరణ కార్యములందుకూడ స్త్రీలు నిర్వహించుచున్నారు. దురాచారములను నిషేధింపవలయునని వీరుబోధించుచున్నారు. అస్పృశ్యతానివారణము ఘోషాపద్ధతి తొలగించుట, బాల్య వివాహములను మాన్పించుట మున్నగు కార్యములందు స్త్రీలు చాల కృషిచేయుచున్నారు.

మనవారు పట్టణములందుమాత్రమే శ్రద్ధ గ్రామములను చూపించుటలేదు. భారతవర్షము విశాలవంతమైన దేశము. వ్యవసాయము ప్రధానావలంబము. ప్రజలందరు గ్రామవాసులు. అట్టిచో గ్రామములమీద మనకు నిరాదరణ గ్రామము లవనత్తు, చాలమందిపరిస్థితులలో నున్నవి. గ్రామోద్ధరణమునకు మన స్త్రీలు పురుషులు వెంటనే దిగవలయును గ్రామములు సర్వదా దిద్దవలయును. గ్రామముల సర్వతోముఖాభివృద్ధి చేసినగాని భారతవర్షమునకు శ్రేయోగమనము కాదు. విద్య వ్యాపింపచేయవలయును. ఆరోగ్యమును కాపాడవలయును. పారిశుద్ధ్యమును బాగుపరచవలయును. విద్యావంతురాండ్రైన స్త్రీలిట్టి కార్యముల నెరవేర్చుటకు విశేషావకాశముండును.

చాలమంది స్త్రీలలో విద్యలేకున్నది. విద్యావంతురాండ్రు వారిదగ్గరకు వెళ్లి వారికి తెలియని దానిని చూపించవలయును. వారిని బాగుచేయుటకు యత్నించవలయును.

ఇటీవలనే స్త్రీలు ప్రజాహితకార్యములకు దిగి, ఆచారములెంత అటంకముగ నున్నను ప్రతి నాయకులు తమ ల్లో వికసించుచున్నారు. నాటినుండి యనేకోద్యమములను ప్రారంభించి వినిపించుచున్నారు. స్త్రీలెంతయు కృషిచేసి ప్రజాసేవకు తోడ్పడుచున్నారు. ఇప్పుడు ప్రతి నగరమునందు నూతనయుగోదయమైనది. స్త్రీలు తమ బాధ్యతలను గుర్తెరిగి యుత్సాహముగ గ్రహింపవలయును. దీనవలన మన్నుపులు మన వ్యవహారములు దిగజారు దిగ్భ్రమయున్నవని తెలియుచున్నాము. ముందును నెరవేర్చవలసిన కార్యమునకు స్త్రీలు తోడ్పడుదురు. మనదేశము కాంతియుతమై సుఖించుటకును, పూర్వపు గౌరవమునకు పాత్రమగుటకును స్త్రీలు పురుషులకు సమానముగ తోడ్పడుదురుగాక యని కోరుచున్నాను.

మీకు నిచ్చు సందేశము నిలువదలేదు. స్త్రీల గృహకృత్యముల విషయమై కొంత చెప్ప దలచితిని. స్త్రీలు గృహమునకు లక్ష్మీస్వరూపలై యున్నారు. వారికి గృహమునందు సర్వాధికారి వరితమయున్నది. లోకమునందిట్టి విశేషము కానరాదు. వారికీగౌరవమున కర్హులైయున్నారు. గృహకృత్యములను స్త్రీలు చక్కగ నిర్వహింతురు. సంసార సంబంధము మనదేశమందును గొప్ప లక్షణమై యున్నది. మాతృరూపము మనకు సంసారమునందు ముఖ్యమై యున్నది. మాతృమూర్తికి చాల ప్రాముఖ్యముకలదు. పాశ్చాత్యుపరిస్థితులు కానరాదు. మనజాతియందలి యొక్క మహాలక్షణముగ పరిణమించెను. భారత పురుషులు స్త్రీలను పూజించుట కిదియొక కారణము. సంసారమునందు స్త్రీలమిగుల నిలిచినాడను పాశ్చాత్యులకు సులభముగ గ్రాహ్యముకాదు. అట్టివారు మన దేశమునకు వచ్చి విజయము గ్రహింపలేక వేసారు సంగతులు ప్రకటించుచుందురు. అట్టి మహాసదాచారమును నిలిపింపవలయును.

పాశ్చాత్యనాగరికము మనకు పనికిరాదు. కొందరా ఆచారముల నవలంబించుచున్నారు. దానివలన మన జాతీయ లక్షణములకు భంగము కలుగును. ఎన్ని యవాంతరములు వచ్చినను మనజాతియందున్న లక్షణములు చెక్కుచెదరకుండ నున్నవి. ఇందువలన కొంతను వికాసము అభివృద్ధి పనికిరాదని ఆక్షేపింతురు. విద్యావంతురాండ్రగు స్త్రీలు వీనిని పాటింపవలెను. మన సంప్రదాయములను విడనాడకూడదు. మన ప్రాచీన సంప్రదాయములందలి ఉత్తమ లక్షణములను ఆధునిక లక్షణములలోని ఉత్తమమైనవానిని మిళితముచేసి మన యభివృద్ధిని సాధింపవలయును. అట్లొనర్చుటవలన దేశాభివృద్ధి సాధ్యమగును. మనకు విరుద్ధమైన ఆచార వ్యవహారములు పనికిరావు. మన జాతీయ లక్షణములను రక్షించుకొనవలయును. సంసారసంబంధమే మన సంఘ వికాసమునకు మూలమైయున్నది. దానిని కాపాడవలయును. గృహకృత్యములను నిర్వహించియు దేశకార్యములు సాధించియు స్త్రీలు భారత జీవనమునకు గౌరవము కలిగింపవలయును. గృహములు చెడ నిర్వహించుచున్నచో దేశకార్యముల నిర్వర్తి సాధింపవలయును.

దేశాభివృద్ధికి భావిసంతతి కారణము. గృహములందే మానవుల జీవిత గుణములేర్పడుచుండును. స్త్రీలు తమపిల్లల నుత్తమపౌరులగునట్లు పెంచి ఉత్తమ సంస్కారయుతులుగ చేయుటవలన మన భావిపౌరుల మంచివారగుదురు. దేశాభివృద్ధికి స్త్రీవిద్య యావశ్యకము. నారీ విశ్వవిద్యాలయము స్త్రీవిద్య కెంతయు తోడ్పడునని యెంచుచున్నాను.

(ఆంధ్రపత్రిక నుండి)

భగవాన్ నారాయణ జీ ఆత్మ విద్యాసాధనము

మస్తీకమాల్ సైంద్రాబాదు

మానవుడు అన్నివిధములైన స్వాదే ఆత్మనుల తెలియు ఆగమునకు సందేహము లాకుండునట్లు ఇక్క మొదలగు నవి అమ్ముబడును

కాంగ్రెసు నాయక సమావేశము

జూలై ౧౨ తేది జరుప నిశ్చయించిన కాంగ్రెసు నాయకుల యుక్తాగోష్ఠి సమావేశము హైందవజాతీయ కాంగ్రెసు మహాసభ చరిత్రలో అత్యంత ప్రాముఖ్యవిషయము. కాంగ్రెసు రాబోవు కర్తవ్యమంతయు యీ సమావేశ ఫలితముపై ఆధారపడి యుండును. ఈ సంవత్సరమున కడపటి నెల యందు ప్రత్యేక కాంగ్రెసు మహాసభ యేర్పాటు చేయవలెనని పెక్కు రాష్ట్రముల వారు సలహా కోరుచుండిరి. కాని యిట్టి ప్రయత్నమేమియు జరుగదనియే రూఢిగా తెలియుచున్నది. జూలై ౧౨ తేది యుక్తాగోష్ఠి సమావేశ నిర్ణయముపై [illegible] ప్రముఖుల [illegible] మహాత్ముని తమ నిర్ణయమును [illegible] చేయుదురు. మహాత్ముని ప్రస్తుత ఆరోగ్యస్థితి [illegible] కఠినముగా నుండుటచే నాయకుల సమావేశము [illegible] జరిగినను [illegible] సంప్రదింపులలో పాల్గొన గల్గుదురనియు అభిప్రాయపడుచున్నారు.

వైస్రాయి పూనాకు వచ్చినప్పుడు మహాత్ముడు వీరితో సంప్రదించుటకు [illegible] కాంగ్రెసు ప్రముఖులు చెప్పుచున్నారు. శాసనోల్లంఘనోద్యమ విరామము జూలై నెలఆఖరుతో పూర్తియగుచున్నందున, నెలాఖరుకు సిమ్లాలో రాజప్రతినిధితో మహాత్ముడు సంప్రదింప నుద్దేశించినయెడల పూర్తి అవకాశముగలదు. ఇదంతయు ౧౨ తేది సమావేశ ఫలితముపై ఆధారపడి యుండును.

శాసనోల్లంఘనోద్యమ విరామ వ్యవధిలోనే భావికర్తవ్యమునుగూర్చి నిశ్చయింప నుద్దేశించియే నాయకుల సమావేశమును యింత త్వరలోనే యేర్పాటు చేసినటుల తెలియుచున్నది. నాయకుల అభిప్రాయములను [illegible] యున్నది ఈ సమావేశమునకు తేది నిర్ణయము చేయక పూర్వము జూను ౨౫ పండిత మాళవ్యాగారినుండి తంతివార్త వచ్చెను. ఇంకను [illegible] ౨౫ తేది సమావేశము జరుప [illegible] మాళవ్యాగారు అభిప్రాయపడిరి. ౨౫ చాల [illegible] ౧౨ తేదిని నిశ్చయించిరి. ఈ పత్రికలలో పండిత మాళవ్యాగారు వచ్చుటకు వీలులేక పోవచ్చును.

ఆసఫాలీగారి లేఖకు మహాత్ముడు స్పష్టముగా ప్రత్యుత్తరమిచ్చినటుల తెలియుచున్నది.

ప్రస్తుతము పూనాలోనున్న పండిత మదనమోహన మాలవ్యాగారు తమ ఆరోగ్యస్థితి లక్ష్యపెట్టక జూలై ౧౨ తేదిని పూనాలో జరుగనున్న కాంగ్రెసు నాయకుల సమావేశమునకు హాజరగుదురని పయనీరు పత్రిక తెలుపుచున్నది. శాసనోల్లంఘనోద్యమమును మానివేసి నూతన సంస్కరణము లెటులున్నను శాసనసభలలో కాంగ్రెసు ప్రముఖులు ప్రవేశింపవలెననియే పండిత మాలవ్యాగారు వాదించుచున్నటుల తెలియుచున్నది.

కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులందరు భావికర్తవ్యము సందర్భమున ఏకగ్రీవముగా నిర్ణయము చేయవలెనని పండిత మాలవ్యాగారు కోరుచున్నటులను అట్టి ఏకగ్రీవాభిప్రాయమునకై మాలవ్యాగారు సర్వోత్కృష్ట కృషిసల్పుచుందురనియు తెలియుచున్నది.

శాసనోల్లంఘనోద్యమమును మానివేయుటకు పండిత జవహరలాల్ నెహ్రూగారుకూడ ప్రతికూలాభిప్రాయులై యుండిరని తెలియుచున్నది. ఈపర్యాయము మహాత్ము [illegible] శాసనసభలు ప్రవేశింపవలెనని కాంగ్రెసు ప్రముఖులు [illegible] న్నారు.

ఈమధ్య కలకత్తాలో జరిగిన కాంగ్రెసు మహాసభ [illegible] పోలీసువారు [illegible] తరువాత [illegible] పండితగారి [illegible] చాలకష్టమైనా [illegible]

బెంగాలు సేవకుల [illegible] ఆఫ్ కామన్సు సమావేశమునందు [illegible] ఉపన్యసించుచు [illegible] భారత [illegible] ప్రస్తుతము [illegible] ప్రాబల్యము వహించి [illegible] ప్రభుత్వమువారి [illegible] ప్రభుత్వము [illegible] ప్రజ [illegible] చెప్పగల్గుచున్నారు. కాంగ్రెసువారు [illegible] సర్కారువారు [illegible] చేయుచున్నారు.

కాంగ్రెసు విడుదలలు, నిర్బంధము

హరిబంధు ఖడింగగారు గంజాముజిల్లాలోని కాంగ్రెసు ప్రచారకులు. బళ్లారి సెంట్రలుజైలునుండి శిక్షాకాలము పూర్తియైనందున విడుదలచేయబడిరి చాల నీరసించి ౨౦ పౌనుల బరువు తగ్గియున్నారు. అనేకులలో స్నానపు సమయములు లేవనియు ౬౦ మందికి సరిపోవుచోట ౩౦౦౦ మందిని స్నానము చేయుచుండిరనియు. కంబళీలు దొడ్డిపాత్రలు ఒకే కోట కడిగవలెను గావున అపరిశుభ్రముగ నుండునవియు ఖైదీల భోజనము [illegible] లేదనియు [illegible] తెలిపిరి.

హరిహర పట్నాయకుగారు చాల కాలమునుండి గుండెజబ్బుతో బాధపడుచుండిరనియు గోవిందప్రధాన్ [illegible] గారు ౪౦ పౌనులు తగ్గిరనియు రాధామోహన సాహు గారు చాల చిక్కియున్నారనియు చెప్పిరి.

గాడేశంకర సామంతరాయగారు (కల్లికోట) యీమధ్యనే బళ్లారి జైలునుండి విడుదల చేయబడిరి. వీరు చాల చిక్కియున్నారు. [illegible] గుండెజబ్బుతో బాధపడుచున్నారు.

కాశీ విద్యాపీఠ ప్రిన్సిపాలు అఖిలభారత కాంగ్రెసు సంఘసభ్యుడు అగు ఆచార్యనరేంద్ర దేవగారిని, కాశీలో సుప్రసిద్ధ న్యాయవాదియగు [illegible] దాసుగారిని జూన్ ౨౫ మధ్యాహ్నము విడుదలచేసిరి. వీరి శిక్షలలో యింకా ౬ నెలలు మిగిలెను. [illegible] విడుదలచేసిరి. [illegible] కాశీ [illegible] పోలీసుస్టేషనుకడ్డకు విడుదలచేసిరి.

మద్రాసు [illegible] యం. యస్. సుబ్రహ్మణ్య అయ్యరుగారి యింటిని జూను ౨౫ [illegible] పోలీసువారు సోదా చేసిరి. [illegible] గ్రంథ ప్రతులను [illegible] పోలీసువారు స్వాధీనపరచుకొనిరి. ఇంతవరకు వీరు వ్రాసిన ౧౫ రాజకీయ గ్రంథములలో [illegible] పోలీసువారు స్వాధీనపరచుకొనిరి

స్వజనాభిమానము [illegible]

నిబంధనలు అక్కఱలేదు

జూను ౨౫ నాడు పంజాబు ప్రభుత్వమువారిట్లు ప్రకటించుచున్నారు.

పంజాబులో సబ్ జడ్జి పదవులకు న్యాయశాఖోద్యోగుల బంధువులను నియమించుటకై పోటీపరీక్ష యుండును. [illegible] యితరార్హతలను [illegible] పంజాబు శాసనసభలో ప్రభుత్వకార్యదర్శి చేసిన ప్రకటన [illegible] "సివిలు అండ్ మిలిటరీ గెజెటు" పత్రిక యీనెల ౨౨ వ తేదిని "స్వజనాభిమానము" అను శీర్షికతో సంపాదకీయ వ్యాసమును ప్రకటించినది. ఈ వ్యాసోద్దేశము [illegible] ఉద్యోగములందు స్వజనాభిమాన మున్నదని [illegible] ఇట్టి అధిక్షేపమునకు కారణము లేదు. సబ్ జడ్జీల నియామకమునకు కొన్ని నిబంధనలు గలవు. వాటిప్రకారము అన్నివర్గములవారికి, [illegible] ఇతర వర్గములవారికి వేరు వేరు స్థానాలుగలవు. ఇదిగాక [illegible] కొందరకు పోటీపరీక్షయందు [illegible] న్యాయశాఖలో ఉన్నతపదవులందున్నవారికి గాని న్యాయశాఖోద్యోగుల బంధువులకుగాని ప్రత్యేకింపబడియున్నది. ఈ స్థానాల పద్ధతిపై పోటీ పరీక్షలో గుణములబట్టి అర్హులైన వారిని కొందరిని [illegible] తప్పనిసరి. [illegible] ప్రవేశము [illegible] అంతకన్న [illegible] కొందరిని [illegible] యుండును. ఈపద్ధతి ఆరంభమైనప్పటినుండియు హైకోర్టు జడ్జీల బంధువులెవ్వరిని సబ్ జడ్జీలుగా తీసికొనియుండలేదు. పైన చెప్పబడిన పత్రిక [illegible] నిరాధారము, [illegible] యని పంజాబు ప్రభుత్వమువారు ప్రచారము గ్రహించినారు.

స్థానిక వార్తలు

వైదికోపన్యాసము

తేది ౩ జూలై ౧౯౩౭ శుక్రవారము సాయంత్రం ౬-౫౦ గంటలనుండి ఆర్యసమాజ మందిరమందు శ్రీమాన్ పండిత వినాయకరావు విద్యాలంకార, బ్యారిష్టర్-ఎట్-లా గారు ఈశ్వరుని వైదికస్వరూపము అను విషయమును వ్యాఖ్యానరూపముగా ఉపన్యసించెదరు. ప్రజలు సకాలమునకు విచ్చేసి బోధము పొందగలరని కోరబడుచున్నారు.

సూరజ్ నారాయణ ఆర్య, బి. ఎ. ఎల్. ఎల్. బి.
ఆర్యసమాజ మంత్రి.

కే. ఆర్. హనుమంతరెడ్డిగారి దానము

అమ్రాబాదు తాలూకాలో చాటపల్లి గ్రామనివాసులగు శ్రీయుత కే. ఆర్. హనుమంతరెడ్డిగారు ప్రాచీనమైన యొక ఉక్కు పిల్లను రెడ్డిహాస్టలు భవనమునకు దానపూర్వకముగా నిచ్చియున్నారు. రెడ్డిహాస్టలువారు వీరి యభిమానమును ప్రశంసించుచు నితరరెడ్డులు నాంధ్రులును విదేశీయముగ ప్రాచీనవస్తువులను—తాటియాకు గ్రంథములను మున్నగువానిని రెడ్డిహాస్టలునకిచ్చి తమయభిమానమును వెల్లడించి కృతజ్ఞతాపాత్రులగుదురని మనవి. శ్రీయుత హనుమంతరెడ్డిగారికి రెడ్డిహాస్టలు కార్యనిర్వాహక వర్గమువారు చాల కృతజ్ఞులై యున్నారు.

ఇట్లు, శేషిరెడ్డి.
కార్యదర్శి

ప్లేగు నివేదిక

తీరు ౧౩౪౭ ఫ.

౧౩౪౭ ఫ. తీరులో హైదరాబాదు నగరములో ప్లేగు లేదు. బయటినుండియు రాలేదు. అయినను ౬ వారములు క్రమముగా ప్లేగు లేనంత గడచినగాని ప్లేగుభయము పోయినట్లు చెప్పజాలము.

హైదరాబాదు సఫాయి జరిమానలలో ఎలుకలు పట్టలేదు. ౭౫౯-౨౫౫ విషపుపొగలతో ౧౯౩౭౪ ఎలుకలు ప్రాణములతోనే పట్టుకొనబడెను. ౧౦౦౦ ఇండ్లకు పొగ వేయబడెను. ౨౪౦౬ ఎలుక బొందలు పూడ్చబడెను. ఒక్కడికిని వ్యాధి రాలేదు. ఇది ఆరోగ్యకరముగ నుండెను. అందు ౩౩౫ మంది యుండిరి. ౧౨ యుక్తిసాధనోపన్యాసము లిప్పించబడెను.

బయటనుండు ౫౧ గ్రామములలో ౪౭ యిండ్లు ఖాళీచేయబడెను. ౩౧౫ యిండ్లకు పొగవేయబడెను. ౨౪౫౫ ఎలుకల బొందలు పూడ్చబడెను. ౧౧౪౨ ఎలుకలు ప్రాణముతో బట్టుకొనబడెను. ఒకపల్లెలో ప్లేగు బాధ యుండెను.

సంస్థానమందు ౬ జిల్లాలలో ప్లేగు ఉండెను. అచట ౩౩౫౧ మందికి ప్లేగుతగిలెను. ౨౩౧ మంది చచ్చిరి. ౧౭౦౬ మందికి టీకాలు వేయబడెను. ప్లేగు తగిలిన పల్లెలన్నియు ఖాళీ చేయబడెను.

మలేరియా నివేదిక

తీరు ౧౩౪౭ ఫ.

౧౩౪౭ ఫ. తీరునెలలో వివిధ వైద్యాలయములలో చికిత్సపొందిన మలేరియా రోగుల సంఖ్య క్రిందవిధముగ నుండెను:—

ఉస్మానియా దవాఖానలో	౯౯౧ మంది
విక్టోరియా జెనానా ఆస్పత్రిలో	౪౧౯ ,,
మూడు ఔషధాలయములలో	౩౫౨ ,,
మూడు తృతీయ ఔషధాలయములలో	౪౨౬ ,,

మాసాబటాంకు, మూల్లాపేట—ఇవి యింకను మలేరియాకు తావులైయున్నవి. ౯౧౧ యిండ్లకు, ముఖ్యముగా గోలాగూడ, ఉద్గిరంజ్, మాలకుంట, హాఫిజ్యాగల్లి—ఈచోట్లలో మలేరియా ఆఫీసులు తెరువబడలేదు.

నివేదన మాసములో యిండ్లనుండు బావులు, తొట్లు, మురుగులు, మురుగుకాల్వలు అనేకపర్యాయములు మాన్యెలలోని పారిస్ గ్రీన్ పొడితోను సంస్కరింపబడెను.

మూసీనదిలో హాయసింత్ లేదు. పరిశుభ్రతకర్మములోని పరస్పరము ప్రతివారము ప్యారిస్ గ్రీన్ తో సంస్కరింపబడు చుండెను.

ప్లాస్మొక్విన్—క్వినైన్ కాంపౌండుకమల్సర ఉస్మాన్ బజారు, చటక్కనిపుర, మహారాజ్ గంజాలలో వాడబడెను. ఫలితములు తృప్తికరముగా నుండెను.

ఉపన్యాసము

నైజాం కాలేజి ప్రిన్సిపాలగు టర్నరు దొరగారు బోధనాభ్యాసము యను విషయమునుగూర్చి సికింద్రాబాదు వై. యం. సి. ఏ. హాలులో జూలై ౬వ తేదిని సాయంకాలము ౬॥ గంటలకు ఉపన్యసించెదరు. కంటోన్మెంటు జోర్డు ప్రెసిడెంటగు కర్నల్ డి. జి. కాండిమసుగారు అధ్యక్షత వహింతురు.

బారిష్టరు దేశ్ముఖును అరబ్బీలు కొట్టుట

జూను ౨౫వ తేదీనాడు వరంగల్లు మున్సిఫ్ కోర్టులో జరుగు అరబ్బీలపై ప్రసిద్ధిజెందిన బారిష్టరున్ను, దేశ్ముఖును అగు కృష్ణారెడ్డిగారిని కొట్టి గాయముచేసిరను నేరము ఆరోపింపబడెను.

నేరస్థులను తమవశమున నుంచుకొనుటను ఉత్తరువు కోరుచు, పోలీసులు నేరమును వివరించిరి. దిమునిగువారము లో అరబ్బీలు మడయపల్లిలో కృష్ణారెడ్డిగారి పోడియగు దేశ్ముఖుగారి పొలములోకి అక్రమముగా వచ్చి చెట్లు కొట్టుచుండిరి. అప్పుడు కృష్ణారెడ్డిగా అడ్డగింపబోగా చాలా తీవ్రమైన వివాదము జరిగెను. అటుపిమ్మట అరబ్బీలు వెళ్లిపోయిరి. కాని తర్వాత మరలవచ్చి అరబ్బీలు కృష్ణారెడ్డిగారిని ఆ పొలములోనే కొట్టిరి. బలమైన గాయములయ్యెను.

రెడ్డిగారు అమూరి ఆసుపత్రికి కొనిపోబడిరి. ఇప్పుడు వారు హైదరాబాదులో చికిత్స బడయుచున్నారు. బాగగుచున్నది.

వివిధవార్తలు

ఒరిస్సా పరిహద్దులు ఖాయం

ఒరిస్సారాష్ట్ర నిర్మాణ సందర్భమున ముఖ్యపట్టణము నిశ్చయమున్ను మున్నగు సమస్యలను విచారించుటకు గాను సంస్కరణ కార్యాలయమువారు జె. ఏ. హబక్ ఐ. సి. యస్. గారి అధ్యక్షత్వమున సంఘము యేర్పాటు చేసిరి.

శ్వేతపత్రములో వ్యవహరించబడిన పరిహద్దులనే ఆధారములుగా గైకొని క్రింది సమస్యనుగూర్చి నివేదిక తయారుచేయుటకు, (౧) రాష్ట్ర ముఖ్యపట్టణము, (౨) ముఖ్యపట్టణమునకు తగుభవనములన్నింటిని తయారుచేయుటకగు వ్యయము, నూతనభవనములు తయారగువరకు తాత్కాలికముగా నుంచు యేర్పాట్లు (౩) హైకోర్టు, విశ్వవిద్యాలయము, వైద్యకశాల యిందుసేరింగు, పశువైద్య కళాలు మున్నగువాటి సందర్భమున తదితర రాష్ట్రములతో నుండవలసిన సంబంధము (౪) కోండ్యాలను గంజాంలో చేర్చునది, లేనిది. అంగల్ ను కటక్ జిల్లాలో సబ్ డివిజన్ చేయునది లేనిది (౫) రాష్ట్రమునకు కావలసిన ఉద్యోగులను ప్రత్యేకముగా యేర్పాటుచేసికొనుటయా, లేక అఖిలభారత ఉద్యోగులనే తాత్కాలికముగా వినియోగించుకొనుట యా (౬) భారత ప్రభుత్వము వారు నియమించు తదితర సమస్యలు.

నెల్లూరు ఈతచెట్టు మహాత్మ్యము

కొన్నారు యిరువది దినములనుండి నెల్లూరు కాలాకోకు సంబంధించిన వరకవిపూడి గ్రామమందొక ఈతచెట్టు పగలంతయు భూమిపైబడియుండి రాత్రి కాలమందు క్రమముగా లేచి నిలుచుచున్నది. వాస్తూరు మస్తానుసాహెబుగారి ప్రభావమువలన నిట్లు తటస్థపడుచున్నదని విశదమైనది. ఈ మహాత్మ్యము దర్శించుటకై పెక్కువేలమంది జనులు అనేక గ్రామములనుండి వచ్చుచున్నారు. ఆ వాదిరోగ పీడితులు భూతపిశాచ పీడితులు పెక్కుమంది యీ వృక్షమువద్ద వరపడుటచే పీడావిముక్తులైరి. ప్రేక్షకులయొక్కయు, వరపడువారియొక్కయు, దినదినాభివృద్ధి గాంచుచున్నది.

గోలకొండ పత్రిక

శ్రీముఖనామ సం॥ జ్యేష్ఠ శు॥ ౧౩

బుధవారము

వడ్డీ! వడ్డీకి వడ్డీ!

The money lending class is exclusively theirs (Hindus)

—Mr Aziz Ahmad 22 Feb. 1932.

గత సంవత్సరములో బులెటిన్ పత్రికలో మన రాష్ట్రమందలి హిందూముసల్మానుసమస్య విషయమై దుమ్ము దుమారము లేగెను. పాఠకులకు కొంచె కొంచెమైన జ్ఞప్తి యుండును. అప్పుడు మన ప్రభుత్వ ప్రకటనశాఖ యొక్క ఉపాధ్యక్షులవారిట్లు సెలవిచ్చియుండిరి "వడ్డీవ్యాపారగాండ్లందరు హిందువులే!"

జూన్ ౨౯ తారీఖు బులెటిన్‌లో పై సూత్రము యథార్థము కాదనుట కొకవార్త ప్రకటింపబడినది. అదేమన రోహిలాలు పూర్వమునుండియు తమ పెద్దలవలె సాలమిశ్రీ, కస్తూరీ, గోరోజనము వగైరా చిల్లరమందుదినుసు లమ్ముకొనక యిటీవల హైదరాబాదులో వడ్డీలకు ద్రవ్యమిచ్చుచున్నారనియు, ఆ మిండవడ్డీలకు ఋణగ్రస్తులు తట్టుకొనలేకపోయిరనియు, వాడు చాలబాధింపబడుచున్నారనియు, అనేకమారులు తగవులు గలిగినవనియు, నందుచేత నికముందట్టివారి దుండగములను నిరోధించుటకు స్థానికరక్షకభటుల కాజ్ఞలియ్యబడినవనియు ప్రకటింపబడినది.

మేము సుమారొక సంవత్సరమునుండి యీ రోహిలాల దుండగముల వినుచుంటిమి. వారు సాధారణముగా కూలినాలి చేసుకొనువారికి (అందు విశేషముగా వారికి హరిజనులు దొరకుదురు) రూపాయలిచ్చి రూపాయికి దినమునకు ౧ అణావడ్డి అని యేర్పాటుచేసికొని ౫ రూపాయలిచ్చిన ౫ అణాలు తెల్లవారకముందే యింటిముందుకూర్చుని ఆ౫ అణాలువసూలు అగువరకు మహారౌద్రాకారముతో వారిని జంపబోదురా యన్నట్లు చేయుదురనియు, నిట్టి విశేషములు వినుచుంటిమి. ఇట్టివార్తలను గురించి వ్రాసినయెవరునమ్ముదురని యూరకుంటిమి. ఇప్పుడు బులెటిన్ వార్తవలన యిదివరలోని వార్తలలోని యాథార్థ్యము నిజమని తెలియుచున్నది.

పాపము! మనప్రభుత్వమువారు దయామయులు బీదలనదా సంరక్షింపజూతురు. కాని పోలీసువారికి హుకుములిచ్చిన వారుమాత్రమేమి చేయుగలరు. బీదకూలీలలో ధైర్యముండిన తెలివితేటలుండిన వారసలు ఇట్టి రోహిలాలతో వడ్డీవ్యాపారమే చేయకుండ యుండియుందురు. చేసిరిపో వారుకోర్టుకెక్కి వారి దౌర్జన్యమును నిరోధింపజేయుటకు వారికి ద్రవ్యమెక్కడిది?

మనరాష్ట్రములో నగరమందే యీకథ యుండిన జిల్లాలలో గ్రామాలలో వీరి యాగడపాంతియున్నదో యెవరికెరుక. నోరెరుగని పశుతుల్యులైన మనపల్లెటూరివారికి తమ కష్టముల వెల్లడించుకొను శక్తితక్కువ.

ఈ రోహిలాలెంతవడ్డి తీసుకొనుచున్నారో వారేవిధముగా దానిని అస్సలును వసూలుచేయుదురో, వసూలు చేయునప్పుడు వారవలంబించు యపూర్వపద్ధతు లెట్టివో మనకు తెలియవు. అనుభవించినవారు మాకు తెల్పిన బాగుండెడిది. ఈ రోహిలాలు కచ్చేరికిపోయి యెప్పుడైన తమ బాకీవసూలుకొరకు దావాలు చేసినట్లు వినవచ్చుటలేదు.

మొత్తముపై వీరునయీరాసీవారును మన రాష్ట్రములో చాలగిడబిడలు చేయువారలుగా గనబడుచున్నారు. బయటనుండివచ్చినటులైన వీరిని వెంటనే సరిహద్దు దాటించు నేర్పాటులు చేయుటయే యుక్తమనుగా దోచుచున్నది.

— —

పూనా అస్పృశ్య సేవక సమావేశము

(ఒక విలేఖరి)

పూనాలో జులై ౧ మరియు ౨ తేదులలో జరిగిన అఖలభారత అస్పృశ్యసేవ సమావేశమునకు దక్షిణ హైదరాబాదు హరిజనసేవక సమితి తరపున శ్రీయుత బస్వంతరావుగారు హాజరైరి.

జులై ౧ వ తేది సమా-వేశమునాడు గత ఢిల్లీ సమావేశ కార్యక్రమ నివేదికయు మొదటి ఆరునెలలలో కేంద్ర అస్పృశ్యసేవకసంఘమువారు గావించిన కార్యమునుగూర్చిననివేదికయు చదువబడెను. తర్వాత వివిధభారతరాష్ట్రములలో హరిజనసేవక సంఘములు మొదటి ఆరు నెలలలో గావించిన కార్యక్రమమున్ను వారి ఆదాయ వ్యయములు చర్చింపబడెను. హరిజనసేవలో ఆఫీసు, ప్రచారకులు మొదలగువారికి నూటికి 33 కంటె ఎక్కువ ఖర్చు చేసిన రాష్ట్రములు హెచ్చరిక చేయబడెను. దేవిడుస్కీము ననుసరించి పని నిర్వహించుటకు కేంద్రసంఘము యొక్క జనరలు కార్యదర్శికి అధికారమీయబడెను. హరిజనసేవలో ఆఫీసు, ప్రచారకులు మొదలగువారికి నూటికి ౨౦ కంటె ఎక్కువ ఖర్చు చేయబడకూడదని తీర్మానింపబడెను. ప్రజాసంస్థలు ప్రభుత్వసంస్థలు మొదలగువాటి ఎన్నికలలో హరిజనసేవా సంఘములు ఒక వ్యక్తి హరిజనుని విషయమున తోడ్పడవచ్చునుగాని పార్టీభేదములలో చేరరాదు. ఈ ముఖ్యమైన విషయములేగాక మరికొన్నికూడ చర్చింపబడెను.

జులై ౨ వ తేదినాడు ప్రతినిధులందరు పూనాలో హరిజనులుండుచోట్లను అయిదింటిని చూచిరి. తర్వాత అందరు గాంధిమహాత్ముని దర్శించి తమతమ సంశయముల నడిగిరి. ఎన్నికలలో హరిజనాభ్యర్థులకు సహాయము చేయు విషయమున గాంధిమహాత్ముడు తన అభిప్రాయము చెప్పుచు స్పష్టముగా సవర్ణుల వలన కష్టములున్నవని తెలిసిన సందర్భములలో హరిజన సేవాసంఘములు జోక్యము చేసికొనవచ్చుననిరి. నూటికి యిరువదికంటె యెక్కువ సంఘములఅడ్మినిస్ట్రేషను పనులకై ఖర్చు చేయబడకూడదని గాంధిగారు నొక్కిచెప్పిరి.

శ్రీమతి కస్తూరిబాయికొరకు శ్రీమతి సరోజినిదేవి యిచ్చిన ఖద్దరు గుడ్డను బస్వంతరావుగారు సమర్పించిరి. సెలవు గైకొనునప్పుడు బస్వంతరావుగారు మీరేమైనను సరోజినిదేవిగారికి చెప్పదలచినారా అని అడిగిరి. అప్పుడు శ్రీమతి కస్తూరిబాయి ఇతరమైనదేదియు లేదు, ఆశీర్వచనము చెప్పవలసినదని చెప్పిరి. బస్వంతరావుగారు స్వతనభార్యాసమేతుడగు బాపినీడుగారితో కలిసి ౩వ తేది సికంద్రాబాదుకు వచ్చిరి.

—

ఉస్మానియా విశ్వకళా పరిషత్తు

౧౯౩౧ అక్టోబరుతో ముగియు
సంవత్సరము నివేదిక

౧౯౩౧ అక్టోబరుతో ముగియు సంవత్సరమందు ఉస్మానియా విశ్వకళా పరిషత్తుయొక్క విశేషములను వర్ణించు నివేదికను ఎస్. ఎ. అన్సారి, రిజిస్ట్రారుగారు తయారు చేసినారు. అది వెలువడినది.

ప్రతిసూబాలోను ఒక కాలేజి ఉండవలెను అని అనుకొన్న ప్రకారము ఈసంవత్సరములో గుల్బర్గాలో ఒక ఇంటర్మీడియేటు కాలేజి స్థాపింపబడెను. బి. టి. డిగ్రీ, డిప్లొమా ఇన్ యెడ్యుకేషన్, అను డిగ్రీగా మార్చబడినది. రెండుసంవత్సరముల కాలము చదివి పొందవలసిన బి. ఇ డి. డిగ్రీ చేర్పరచు విషయము ఆలోచనలో నున్నది. మెట్రిక్యులేషనుకు తయారు గావలసిన కాలము రెండేండ్లనుండి మూడేండ్లకు మార్చబడెను. మొత్తము స్కూలు కాలము ఎప్పటివలె ౧౦ యేండ్లుగానే యుండును. యం. బి. బి. యస్. డిగ్రీకి చదువవలసిన భాగములలో మార్పులు గావింపబడెను. తెలుగు, మహారాష్ట్రము, కన్నడము, ఉర్దు, అరబ్బీ, ఫార్సీ—ఈ భాషలందును ఫిలాలజీ, తత్వశాస్త్రము, భౌతిక శాస్త్రము, వస్తువిజ్ఞానశాస్త్రము, వీటిలోను పరిశోధనలు జేయించుటకై ఉస్మానియా యూనివర్సిటీ కాలేజికి ఒక్కొక్కటి రు ౭౫ ల విలువగల ౧౦ స్కాలర్‌షిప్పులు మంజూరు చేయబడెను. యూనివర్సిటీ మెంబర్లు నాలుగు కొత్తకోర్సులకు హాజరైరి.

సంవత్సరాంతమున ఉస్మానియా యూనివర్సిటీ కాలేజిలో విద్యార్థులు ౯౯౭ మంది. పూర్వ సంవత్సరాంతమున ౫౩౫ మంది. తత్వశాస్త్రపు యం. ఏ. లకు యే ప్రభుత్వ శాఖలోగాని ఉద్యోగము తీయబడకుండుటచేతను, ల్యాగాజ ఏట్లకు ప్రభుత్వములో శాస్త్రోద్యోగములు లభింపకపోవుటచేతను, ఆ విద్యా శాఖలలో విద్యార్థులు తగ్గిరని ప్రిన్సిపాలుగారు తలచుచున్నారు. సాహిత్యసంఘములును మాసపత్రికయు నిర్వహింపబడుచునే యుండెను. గ్రంథాలయమునకు ఎక్కువ పుస్తకములు చేర్చబడెను. ప్రకటించినట్లు ఈకాలేజిలో చదివి ఎంతమంది విద్యార్థులు ఉద్యోగములు పొందిరో ఆ వివరములు రాలేదు. ఈకాలేజిలో చదివి పరీక్షలయిన వారికి వారి సామర్థ్యమునుబట్టి ౧౫ మందికి ఇంగ్లండులోనే కొలువు యిప్పించుటకు సాధ్యమయ్యెను. ఈకాలేజినుండి ముగ్గురు యూరపులో చదువబోయిరి. మరియొకరు లండనులో చదువుటకు పోయి ప్రశస్తి గాంచిరి.

ఫర్ట్స్ కాలేజిగారి విద్యాశాలలోనున్న వైద్య కళాశాలలో ౫౬ మంది విద్యార్థులుండిరి. నవాబు నవాబ్ జంగు బహాదర్‌గారి యధీనములో నుంచబడిన యంజినీరింగ్ కాలేజిలో ౩౯ మంది దరఖాస్తుదారులలోను ౧౬ మంది చేర్చుకొనబడిరి. ట్రైనింగ్ కాలేజి సజద్ మిర్జా గారి విచారణలో నుండెను. జనానా కాలేజిలో ౧౩ మంది విద్యార్థినులును టీ కాలేజిలో ౧౩౦ మంది విద్యార్థులును ఉండిరి. వార్తాశాస్త్రాచార్యులగు ఫజ్లుర్‌రహమాన్‌గారు రాజకీయోద్యమములలో పాల్గొనుచుండుటచే కొంతకాలము ఉద్యోగమునుండి తొలగింపబడిరి. సయ్యద్ మొహియుద్దీనుగారు ప్రిన్సిపాలుగా నుండిన ఔరంగాబాదు కాలేజిలో ౭౫ విద్యార్థులును, అబ్దుల్ అజీజ్‌ఖానుగారు ప్రిన్సిపాలుగా నున్న వరంగల్లు కాలేజిలో ౭౭ విద్యార్థులును ఉండిరి.

నిజామియా అబ్జర్వేటరి టి. పి. భాస్కరన్ గారిచే నిర్వహింపబడుచుండెను. నక్షత్రదర్శన ఫలితములు బ్రిటిషు అస్ట్రానామికల్ సొసైటీకి తెలియజేయబడుచుండెను. కోడాయికెనాల్ పత్రికలు, మేఘము, వర్షము మొదలగునవి గమనింపబడుచుండెను. దైరతుల్ మారిఫ్‌కు నవాబ్ మెహ్దీయార్‌జంగు బహదరుగారు కార్యదర్శిగా నుండిరి. ప్రాచీన గ్రంథములు మూడు ప్రచురింపబడెను. మౌల్వీ హాషీంనద్వీగారు వివిధములైన అరబ్బీ గ్రంథాలయములను చూచివచ్చి నాలుగు అరబ్బీ గ్రంథములను ప్రచురణకు చేర్చుకొనిరి. ఈపట్టికపై ఇండియాలోను యితరదేశములలోను అభిప్రాయములు గ్రహింపబడెను. యూనివర్సిటీ ప్రెస్సుపాలనము తర్జుమాబ్యూరో యొక్క క్యూరేటరు చేతిలో నుండెను. తర్జుమా బ్యూరో మహమ్మద్ ఇనాయతుల్లాగారి నిర్వహణమున నుండెను. బ్యూరోకు ౧౩౪౦ ఫసలీలో ౧౦ యేండ్ల కాలము పూర్తి అయ్యెను. ఈ బ్యూరో భవిష్యత్కార్యమును గూర్చి విచారించుటకై ఒక కమిటీ ఏర్పరుపబడినపుడు కొన్నిలు బ్యూరోకాలమును ౧౩౪౦ ఫసలీ ఆఖరు వరకు అభ్యర్థులకు పెంచవచ్చునని శిఫారసు చేసెను. అప్పటికిని బ్యూరోపని పూర్తిగావించకపోవుటవలన కమిటీనివేదికపైన ఉత్తరువు గావించునంతవరకు బ్యూరో పనిచేయుచుండవచ్చునని తీర్మానింపబడెను. తర్జుమా చేయవలసిన ౪౦ గ్రంథములలో ౨౩ పూర్తియైనవి. ౧౭ అచ్చుకై పంపబడినవి; ౨౩ పునఃపరిశీలన చేయబడుచున్నవి. పారిభాషిక పదములకు ౪౫౪౯ క్రొత్త ఉర్దు ప్రతిపదములు ఏర్పరుపబడెను.

ఫ్యాకల్టీ ఆఫ్ థియాలజీ పరీక్షలలో ౨౪మందికి ౭ మంది ఉత్తీర్ణులైరి. మెట్రిక్యులేషనులో ౯౩౭ మందికి ౨౫౭ మంది నెగ్గిరి, ఇంటర్మీడియేటులో ౨౪ మందికి ౧౩౭ మందియు, బి.ఏ. లో ౧౪౦ మందికి ౬౫ మందియు, యం.ఏ లో ౧౨ మందికి ౧౦ మందియు నెగ్గిరి. యం. యస్సి. లో మొదటి పరీక్షలో ౪ మందికి ముగ్గురును ఆఖరుపరీక్షలో ౩ మందికి ముగ్గురును నెగ్గిరి. యల్‌.యల్‌.బి. పరీక్ష ప్రథమభాగమందు ౭౫ మందికి ౩౧ ౯ ఉత్తీర్ణులైరి. అంత్యభాగమందు ౧౯ [illegible] ... మంది [illegible] పరీక్షలో మొదటిభాగమునకు ౬ మందికి ౪ మంది [illegible] మూడవభాగములో ౧౬మందికి ౧౧ మంది పాసైరి. డాక్టర్ ఆఫ్ మెడిసిను పరీక్షలో ౧౦ మందికి [illegible] యంజినీరింగులో ౧౧ మందికి ౭ మందియు నెగ్గిరి.

రహిమాన్ గారికి నిషేధాజ్ఞ

జాను ౨౩ రాత్రి లాహోరు స్టేషనులో మౌలానా హబీబుర్ రహిమానుగారు (అఖిలభారత అహరారుపార్టీ అధ్యక్షులు) రైలుబండినుండి దిగుచుండగా క్రిమినలు లా సవరణ చట్టమునననుసరించి నిషేధపుటుత్తరవు జారీచేయబడెను. రహిమాన్‌గారు జలంధరునుండి వచ్చుచుండిరి. రహిమానుగారు వారిపురపాలక సరిహద్దులను దాటక, ఎట్టి బహిరంగసభలోను పాల్గొనవలదనియు, మత్తీరుత్తరువు చేయువరకు జీవినే ఆచరించవలెననియు ఆ నిషేధపుటుత్తరువునందు గలదు. దీనికి ముఖ్యముగా షౌలా నాగారు తమ ప్రయాణమును మానుకొనిరి.

బందిపోట్లు

జబల్పూరునుండి ఒక మోటారుబస్సు ప్రయాణీకులతో వచ్చుచుండెను. మార్గమధ్యమందు ఎవరో యిద్దరు ప్రయాణీకులవలె నిలచియుండిరి. మోటారును తమకొరకై ఆపించిరి. వెంటనే వారిద్దరిలో ఒకడు మోటారుడ్రైవరును కొట్టవలెనని లాటీవిసరెను. కాని ఆదెబ్బ డ్రైవరుకు తగులక అద్దమునకు తగిలి అది పగిలెను.

రెండవవాడు మోటారులోని కెక్కవలెనని యుంకించెను కాని, ఇంతలో డ్రైవరు ఒక్కసారి బయలుదేరదీసి వేగముగా నడిపించెను. వారు వెంటబడుటకు వీలులేక వెనుకపడిరి.

రంగూనుకగ్గరనున్న ఐరావతీనదిలో వారినావను బాంచి సోమవారంరాత్రి పోవుచుండెను. ఆయుధపాణులైన నా మంది దొంగలు నావను దండెత్తివచ్చి రూ ౧౩౦౦/- ల సొత్తును ఎత్తుకొనిపోయిరి.

అహమదాబాదులో
పనిలేని ౫౦౦౦ మంది

జూన్ ౨౨ నాడు అన్నిమిల్లుల గమ్మములవద్దను కార్మిక సంఘమువారు ౩౦౦ మందిని నిలిపిరి. పనికొరకు మిల్లుల వద్దకు వచ్చినవారిలో పనిదొరకక వెళ్లిపోయినవారి లెక్కలను యు సేను వారికంట్టు ౫౦౦౦

గుడ్డలైనవి, ఇంక బియ్యము!

జపాను దిగుమతుల అలజడి

జపానుది బియ్యము విశేషముగా దిగుమతి అగుచున్నందున ఇండియా ప్రభుత్వమువారు జపానుతో వ్యాపారము [illegible] నిషేధింపవలెనని రంగూను [illegible] బర్మా చాంబర్ ఆఫ్ కామర్సు సంఘమువారు ప్రభుత్వమునకు తెలియజేసిరి. ప్రభుత్వమునకు [illegible] [illegible] [illegible]

ది సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడు

మూలధనము రూ ౩,౩౬,౦౦,౦౦౦
వసూలయిన ౧,౬౮,౦౦,౦౦౦
రిజర్వు, ౨౦,౦౦,౦౦౦

భీమా పద్ధతి

సెంట్రల్ బ్యాంకు సేవింగ్సు బ్యాంకులో డబ్బు దాచిపెట్టుకొనువారి ఉపయోగార్థమై మేము నెలకు రూ ౧-౦-౦ రూ ౨-౦-౦ అంతతగ్గు మొత్తపుప్రిమియములతో రూ ౫౦౦లు, రూ ౧౦౦౦లు విలువగల పాలసీలను క్రమముగా ఇవ్వగలము.

చెక్కులద్వారా సేవింగ్సు బ్యాంకులెక్కలనుండి తీసికొనబడుట

మా కస్టమర్లయొక్క అనుకూలమునకై క్రొత్త సేవింగ్సు బ్యాంకును ప్రవేశపెట్టినాము అందుండి డబ్బును చెక్కులద్వారా తీసికొనవచ్చును.

వివరములకు ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా కు వ్రాయుడు.

రెసిడెన్సీరోడు, హైదరాబాదు (దక్కన్) జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు (దక్కన్)

స్వాతంత్రము పొందుటకు

ఉద్యోగపు దాస్యమునుండియు, నిరుద్యోగపు విచారమునుండియు
స్వతంత్రత పొందుటకు
స్టార్ ఏజన్సీ తీసికొనుడు

జీవితము లేక మంచికి విరాషము	4. శాశ్వతోద్యోగము
పారంపర వేతనము	5. అందరికి ఉపయోగపడు పద్ధతులు
ప్రావిడెంటు ఫండు లాభములు	6. మా జయమునకు కావలసిన వసతులు

మా విజయము స్థిరము

ఏలననగా:— మా పట్టాలు రద్దుకానేరవు.
అశక్తతి లాభములు ప్రతి పట్టాకును గలవు.
స్వల్పసొమ్ము హెచ్చుగ చెల్లించిన, ఆకస్మిక ప్రమాదములవలనిలాభములుగలవు.
మా నిశ్చలత్వము నిస్సందేహము.
పాలసీలు హాలీనాకాములో నివ్వబడును.

వివరములకు

ది స్టార్ ఆఫ్ ఇండియా ఐ. కే. జి. అషూరెన్సు కంపెనీ లిమిటెడ్

(మదరాసు)

బ్రాంచి: హనుమకొండ.

టెలిగ్రాములు:— (Singhvee) టెలిఫోను ౫౦౭౮

G. Raghunathmull Banker

జి. రఘునాథ్మల్, బ్యాంకర్

హైదరాబాదు— దక్కన్

మిసర్సు థామస్ కుక్ అండ్ సన్ బ్యాంకర్సు, లిమిటెడ్,

వారికి

హైదరాబాదులో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపును

అన్నివిధములైన వర్తకవ్యాపారములకొరకు, మావ్యాపారమును చేయుదుము.

ఆతంకనిగ్రహ మాత్రలు

ఇప్పటి బలవర్ధకౌషధములలోకెల్ల శ్రేష్ఠము

ఈమాత్రలు

ఆకలిరోగములను పోగొట్టును.
నరములకు శక్తి నిచ్చును.
జ్ఞాపకశక్తికి చురుకుదనము నిచ్చును.
రక్తమును శుద్ధిజేసి వృద్ధిజేయును.
బలమును వృద్ధిజేయును.
ప్రాణమునకు నూతనోత్తేజము నిచ్చును.
ఇంకను అనేక లాభములు గలవి.

౩౨ మాత్రలుగల డబ్బా ౧కి వెల ౧-౦-౦

ఇతర వివరములకు మేము ఉచితముగా తపాలా ఖర్చులు మీకు కనులకుంచి పంపగలచిన్న పుస్తకమును

కామశాస్త్రము

చదువుడు

ఆతంకనిగ్రహఫార్మసి,

26 బ్రాడ్వే మద్రాసు.

శ్రీకృష్ణా సోపు ఫ్యాక్టరి

నిజాం సబ్బు

నైజాంసబ్బు పైనవ్రాసిన ఫ్యాక్టరీలో స్వదేశీయులచే తయారగుచున్నది. ఈసబ్బు వస్త్రములు, పట్టు వస్త్రములు ఒళ్లు మొదలగువాటికి వాడిన మురికినిశుభ్రపరచియుంచి సువాసన నిచ్చును. శరీరమునకు రాచినయెడల రోమకూపములలోనుండు మురికినితీసి శరీరమునకు కాంతినిచ్చి సౌందర్యము నిచ్చును. ఈసబ్బు ప్రజాగ్రహమునకు ... సుప్రసిద్ధమైన మా నైజాం సబ్బు నైజాంరాష్ట్రమందును, బరారు దేశమందును చాలా వాడబడుచున్నది. ... తయారగుసబ్బు బీదసాదల సౌకర్యముకొరకు ... ధరలకు అమ్మబడుచున్నది. నైజాంసబ్బులో ఎట్టిదమైన క్రొవ్వును చేరలేదు. ... క్రొవ్వుగాని మరి యే యితర పదార్థముగాని యిందులో చేరియున్నదని ఋజువు చేసినవారికి రూ॥ ౨౦౦౦ బహుమాన మివ్వబడును టోకువెల డబ్బా ౧కి ౧౨ అణాలు

మేనేజింగ్, ఏజంట్ షేక్ చాందు

ప్రొప్రైయిటర్సు.

కాలేరు క్రిష్ణయ్య అండ్ బ్రదర్సు

మహంకాళి గుడివీధి, సికింద్రాబాదు-దక్కన్

స్వదేశీ స్టేషనరి కావలయునా?

అన్నిరకముల స్వదేశీ కాగితములను స్టార్ ఆఫ్ ఇండియా పెన్నులను, ప్రింటింగుఇంకులవంటివస్తువులన్నియు స్టాకులో నుంచుదుము, వ్యాపారస్తులకు మాపుస్తకములపై వారి పేర్లఅచ్చొత్తించి యిచ్చెదము. పాఠశాలలనుండి జిల్లాలనుండి వచ్చు ఆర్డరును జాగ్రత్తగా విచారించెదము. ఉత్తరప్రత్యుత్తరములు ఇంగ్లీషులోజరుపవలెను.

ది డక్కన్ కమర్షియల్ అండుకో
(మద్రాసు పెన్సిల్సు ఏజంట్లు
గౌలిగూడ. హైదరాబాదు)

శ్రీకృష్ణాభవను హోటలు

అబిడ్ బిల్డింగు హైద్రాబాదు

ఇచ్చట మంచి భోజనము సకాలమునకు లభించును. ఇష్టమైన ఫలహారిమాలు దొరకును. ప్రయాణికులకు సౌకర్యములు గలవు. ... సామానులు ... లభించును. కే. యస్. కృష్ణయ్య ప్రొప్రైటర్

Sree Krishna Bhavan Hotel

వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి వ్యాపారమునందు లాభము పొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను, బ్రిటిషిండియాయందును విరివిగా ప్రచారము చేయుచున్నది. ప్రకటనరేట్ల వివరములకు:— మేనేజరు గోలకొండపత్రిక, హైదరాబాదు అనివ్రాయుడు.

కోలు, ఖుబూలియతులు.

ఇచ్చి పుచ్చుకొనువారికి అనుకూలముగునట్లు మంచి షర్తులు చేర్చి, అందమగు కాగితముపై ముద్రించబడినవి ౧౦౦ కి రు ౨ లు టపాఖర్చు లు ప్రత్యేకము

ప్రాంసరీనోట్లు

బలిష్ఠమగు కాగితమున ముద్రించ బడినవి ౧౦౦ కి రు ౨ లు టపా ఖర్చులువేరు మరిన్ని, ఇతర ముద్రణపనులు సిద్ధము చేయబడును.

రసీదు ఫారములు, చెక్కుఫారములు, దరఖాస్తుఫారములు, టికటు బుక్కులు, అప్పుపత్రములు మొదలగునవి ఆర్డరు ప్రకారము సిద్ధముచేసి యివ్వబడును.

గోలకొండ ముద్రాక్షరశాల,
త్రూపుబజారు, హైదరాబాదు

G No N 4

Neg No M 2137

STAMP

Printed and published by B. Rama krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K. Bala krishna Reddy